అభివృద్ధి, సంక్షేమానికే పట్టం కట్టండి

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. గురువారం సాయంత్రం జీవీఎంసీ ఒకటో వార్డు పరిధిలో అంబేడ్కర్ కూడలి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తీన్‌మార్, బాణసంచాతో కార్మికవాడ, జ్యూట్‌మిల్లు రోడ్డు, హరిజన సంతపేట, కొత్తపేట, వెలంపేట, మైలపల్లి వారి కళ్లాలు, గణేష్ థియేటర్ రహదారిలో ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. మార్గమధ్యలో చిరు వ్యాపారులు, వృత్తిదారులతో మాట్లాడి వారి కష్టనష్టాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులు పట్టారు. తనను మారోమారు గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వార్డు అధ్యక్షులు జగుపల్లి ప్రసాద్, చిల్ల భాస్కరరెడ్డి, 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, నాయకులు బింగి హరికిరణ్‌రెడ్డి, డబ్బీరు ప్రశాంతి, జీవీ రమణ, చిప్పాడ వెంకటేష్, తెడ్లాపు అప్పలరాజు, ఉప్పాడ నాగేశ్వరరావు, కుంచా శివరామకృష్ణ, పందిరి విజయ్, జీరు సుజాత, కొప్పల రమేష్, అక్కరమాని చినబాబు, చిల్ల సూర్యనారాయణరెడ్డి, పీతల వెంకట అప్పారావు, చింతగుంట శివ, గంట్రేటి ఈశ్వరరావు, చిల్ల ప్రమీల, నీలాపు రామిరెడ్డి, సిమ్మల ప్రసన్న, దుంప సాయిరెడ్డి, చార్లీస్, ముని రమేష్, శీరపు శ్రీరాములు, మద్ది మహాలక్ష్మి, జీరు పద్మ, చిల్ల కృష్ణవేణి, కొయ్య వెంకటలక్ష్మి, శీరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



చిట్టివలస సత్యసాయి సేవా మందిరంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అనంతవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



జ్యూట్‌మిల్లు రోడ్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించండి

పద్మనాభం : ప్రజలకు మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని అనంతవరం, పెంట గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమునిపట్నం ప్రజలు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. మూడోసారి కూడా గెలిపించాలని కోరారు. టీడీపీ హయాంలో పచ్చ చొక్కాల వాళ్లకే చంద్రబాబు పథకాలు ఇచ్చేవారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమన్నారు. గతంలో సమస్యల పరిష్కారం కోసం, వైద్యం చేయించుకునేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ఇంటికి సమీపంలోనే సచివాలయం ద్వారా సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. గ్రామంలోనే విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తేనే సంక్షేమ పథకాలు, సచివాలయ వ్యవస్థ కొనసాగుతాయన్నారు. గెలిచిన వెంటనే విశాఖపట్నం నుంచే సీఎం జగన్ పరిపాలన సాగిస్తారన్నారు. దీనివల్ల ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. భూముల విలువ పెరుగుతుందన్నారు. టీడీపీ ప్రలోభాల ఉచ్చులో పడొద్దని సూచించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను భీమిలి ఎమ్మెల్యేగా, బొత్స ఝూన్సీలక్ష్మిని విశాఖపట్నం ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఈ రెండు గ్రామాల్లో ఎమ్మెల్యేకు మేళతాళాలు, చిడతలు, తప్పెటగుళ్లతో ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే శ్రీనివాసరావు అభ్యర్థించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, రొంగలి రవి, గేదెల చంద్రరావు, కిలపర్తి సత్యనారాయణ, గొర్లె బంగారునాయుడు, కరిమిరెడ్డి రవి, మాదిరెడ్డి భాస్కరరావు, జి.వి.కె.కె. వర్మ, మొకర అప్పలనాయుడు, బొలె అప్పలనాయుడు, బోని సన్యాసినాయుడు, తాలాడ పద్మనాభం, నల్లి సన్యాసప్పడు, గాడు అప్పలరాజు, సుంకర నారాయణరావు పాల్గొన్నారు.



అంబేడ్కర్ కూడలిలో పుచ్చకాయల వ్యాపారితో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



కార్మికవాడలో లాండ్రీ దుకాణం నిర్వాహకుడితో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



పెంటలో మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ఎమ్మెల్యే శ్రీనివాసరావు

డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు



నగరపాలెంలో డ్రైనేజీ పరిశీలిస్తున్న విశ్వనాథన్

కొమ్మాది : జీవీఎంసీ 4వ వార్డు కె.నగరపాలెం, జేవీ అగ్రహారం ప్రాంతాల్లో జీవీఎంసీ అదనపు కమిషనర్ విశ్వనాథన్ గురువారం పర్యటించారు. వార్డులో పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలించారు. నగరపాలెంలో డ్రైనేజీలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్నారు. ఈ క్రమంలో తక్షణమే డ్రైనేజీల నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన మట్టి తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఆయనవెంట జోన్ – 2 జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దివీస్ ఉద్యోగి ఇంట్లో చోరీ

తగరపువలస : జీవీఎంసీ ఒకటో వార్డు శ్రీనగర్ మసీదు వీధిలోని ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న దివీస్ ఉద్యోగి శశిభూషణరావు ఇంట్లో ఒక ఫోన్, అర తులం బంగారు వస్తువులు, మూడు తులాల వెండి వస్తువులు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు భీమిలి క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నెల 18న డ్యూటీకి వెళ్లిన శశిభూషణరావు 19 ఉదయం తిరిగి వచ్చి చూసేసరికి వెనుక డోర్ ద్వారా దొంగలు చొరబడి చోరీకి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై క్రైం ఎస్‌ఐ సూర్యప్రకాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి శబల భోజన పండగ

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంకి చెందిన శ్రీకృష్ణాపురంలోని గోశాలలో శుక్రవారం నుంచి ఐదు రోజులపాటు శబల భోజన పండగ నిర్వహించనున్నట్టు ప్రకృతి వ్యవసాయ ప్రచారకులు విజయ్‌రామ్ తెలిపారు. గోవు ఆధారిత పంటలు, సాంప్రదాయ వంటలు, ప్రకృతి వ్యవసాయం, దేశవాళీ విత్తనాల వ్యాప్తి, స్థానిక ఆహారపు అలవాట్లు, వంట పాత్రల వాడకం, స్థానిక చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగించడం కోసం సేవ్ సంస్థ ఐదు రోజులపాటు భోజన పండగ నిర్వహిస్తోందన్నారు. గోవు ఆధారిత పంటలు పండించే వారికి, అలాంటి పంటలు కోరుకునే వారికి వేదిక ఏర్పాటు చేస్తామన్నారు.

క్లుప్తంగా

రామాలయంలో అన్నదానం



అన్నదానం ప్రారంభిస్తున్న దంత వైద్యుడు గణేష్ కన్నా

తగరపువలస : చిట్టివలస జ్యూట్‌మిల్లు రామాలయంలో గురువారం అన్నదానాన్ని దంత వైద్యుడు రంగూరి గణేష్‌కన్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రతి గురువారం షిర్డీ సాయిబాబా ఆలయ సన్నిధిలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆకెళ్ల భానుమతి, రమాదేవి, మేకల శ్రీను, సైలాడ మల్లిబాబు తదితరులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



సాయం అందిస్తున్న ఫ్రెండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు కొత్తపేటలో పేద కుటుంబానికి చెందిన హిమవాహిని అనే విద్యార్థినికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ తరపున గురువారం రూ.2 వేలు అందించారు. వీరి కుటుంబానికి ప్రతీ నెల వెంపాడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున రేషన్ అందిస్తున్నట్టు అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బండారు నానాజీ, ఒబ్బిలిరెడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనారాయణ వ్రతం



వ్రతంలో పాల్గొన్న భక్తులు

భీమునిపట్నం : భీమిలి కృష్ణా కాలనీ కొండపైనున్న కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సామూహిక లక్ష్మీనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించారు. తొలుత సుప్రభాత సేవ, ఆరాధన, హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గాడు వెంకటప్పడు, ముఖ్య సభ్యులు రేలంగి పెదబాబు, కె.ముత్యాలరావు, కె.సన్ని బాబు, గాడు ఆనంద్, హరి, శంకర్, శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మనోభావాలకు అక్షర రూపమే కవిత



ప్రశంసాపత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు

భీమునిపట్నం : మన మనస్సులోని భావాలకు అక్షర రూపమివ్వడమే కవిత అని స్థానిక జిల్లా విద్య శిక్షణ సంస్థ (డైట్) వైస్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యంనాయుడు అన్నారు. డైట్‌లో గురువారం నిర్వహించిన ప్రపంచ కవిత దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎంతో మందికి తమ మదిలో ఎన్నో ఆలోచనలు, సంఘర్షణలు జరుగుతుంటాయని... వాటికి అక్షర రూపాన్నిస్తే గొప్ప కవితగా మారుతుందన్నారు. అధ్యాపకులు గొట్టేటి రవి మాట్లాడుతూ మనలోని భావాలు, ఆలోచనలకు అక్షర రూపాన్నిస్తే గొప్ప కవితలవుతాయన్నారు. ఈ సందర్భంగా కవితలు వినిపించిన ఛాత్రోపాధ్యాయులకు ప్రశంసపత్రాలు అందించారు. అధ్యాపకులు నాగేశ్వరరావు, త్రినాథరావు, మాధవి, హరిణి పాల్గొన్నారు.

ఉత్సాహంగా వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం



మహిళకు కరపత్రం అందిస్తున్న నగరాలు కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు

మధురవాడ : సార్వత్రిక ఎన్నికల ప్రచారం మధురవాడలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు గురువారం ఉత్సాహంగా ప్రారంభించాయి. జీవీఎంసీ 7వ వార్డు మల్లయ్యపాలెంలోని రామాలయంలో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, జేసీ కన్వీనర్ కుడితి రామారావు తదితరులు పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులు ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా బొత్స ఝూన్సీలక్ష్మిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, వివిధ విభాగాల నాయకులు అల్లాడ లింగేశ్వరరావు, నాగభూషణరావు, అల్లాడ వెంకటరావు, నాయకులు చేకూరి రజని, శ్రీదేవి, తమ్మినేని వరలక్ష్మి, అల్లాడ సూర్యారావు, జగ్గుపల్లి నరేష్, పెంట్ర అప్పన్న, పెంటపల్లి రాముడు, కానూరి సూరిబాబు పాల్గొన్నారు.

కొమ్మాది : జీవీఎంసీ 8వ వార్డు రుషికొండలో వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకూ వెళ్లి వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును ఎమ్మెల్యేగా, బొత్స ఝూన్సీలక్ష్మిని ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, నాయకుల ఉప్పులూరి గోపి, చెన్నా ఎల్లయ్య, అల్లాడ ఉమామహేశ్వరరావు, అప్పలరాజు, కోన సింహాచలం పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్‌పై అప్రమత్తత అవసరం

ఆనందపురం : మహిళల్లో ఎక్కువగా సంభవించే గర్భాశయ క్యాన్సర్‌పై అప్రమత్తంగా వుండాలని వైద్య నిపుణులు డాక్టర్ సంహిత సూచించారు. మండలంలోని మిందివానిపాలెంలో ఉన్న విశ్వనాథ ఫార్మా స్యూటికల్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు గిడిజాల గ్రామంలో నాలుగో రోజు గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంహిత మాట్లాడుతూ సాధారణ రక్తస్రావం, పీరియడ్స్ రావడంలో వ్యత్యాసం, నొప్పి రావడం వంటి లక్షణాలను గర్భాశయ క్యాన్సర్‌గా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం కరపత్రాలు ద్వారా వ్యాధి నివారణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమాదేవి, ఎన్ఎస్ఎస్ విభాగం ఏవో టి.సమన్వయి, తదితరులు పాల్గొన్నారు.

60 మంది రక్తదానం



వైద్య శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు

పీఎం పాలెం : ప్రాణాపాయంలో వున్న వారిని బతికించడానికి అవసరమైన రక్తం దానం చేస్తున్న ప్రతి ఒక్కరూ త్యాగమూర్తులే అని వైఎస్సార్ సీపీ నాయకుడు పోతిన ప్రసాద్ అన్నారు. పీఎం పాలెం రెండో బస్టాపు సమీపంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానానికి మించిన దానం లేదన్నారు. 60 మంది రక్తదానం చేశారు. గుడ్ లైఫ్ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో శిబిరం నిర్వహించారు.

అన్ని ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీకి ఆదరణ

భీమునిపట్నం : భీమిలి మండలం తాళ్లవలస నుంచి ఎన్నికల ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝూన్సీలక్ష్మి శుక్రవారం ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో భీమిలి, ఆనందపురం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీ బొత్స ఝూన్సీ తొలి ఎన్నికల సమావేశాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. తాళ్లవలసలో ప్రచారం ముగిసిన తర్వాత ఆనందపురం, వెల్లంకి, గంభీరంలో ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఇది ఆమె తొలి ప్రచార కార్యక్రమం కావడంతో అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విజయవంతం చేయాలని కోరారు.

అన్ని ప్రాంతాల్లోనూ వైఎస్సార్ సీపీకి ఏమాత్రం ఆదరణ తగ్గలేదని, గతం కంటే మరింత ఎక్కువ మంది ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయడానికి సిద్ధంగా వున్నారన్నారు. అందుకు అనుగుణంగా అన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఐక్యంగా పనిచేస్తే విజయం సాధిస్తామని, అందరూ సహకరించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉత్తరాంధ్ర రీజినల్ ఇన్‌చార్జి ముత్తంశెట్టి సందీప్‌బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, నాయకులు దాట్ల పెదబాబు, యలమంచిలి సూర్యనారాయణ, బోని సన్నిబాబు, చిల్ల హరి, కోరాడ వెంకటరావు, మణిశంకరనాయుడు, మజ్జి వెంకటరావు, బంక సత్యం, పాండ్రంగి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సకల జీవకోటికి నీరే ప్రాణాధారం

పీఎం పాలెం : సకల జీవకోటికి ప్రాణాధారమైన నీటిని సంరక్షించుకోవడం సామాజిక బాధ్యతని ఆంధ్రప్రదేశ్ వాటర్ రిసోర్సు డిపార్ట్‌మెంట్ డీఈఈ డాక్టర్ మహేష్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవంలో భాగంగా సక్రమ నీటి వినియోగం – సంరక్షణ అనే అంశంపై స్థానిక బాబా ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో 13 దేశాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడితో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. భారతదేశంలో మాత్రం జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేసే స్థితిలో మన జల వనరులున్నాయన్నారు. విశాఖ నగర వాసుల దాహార్తిని తీర్చడానికి రైవాడ, తాటిపూడి వంటి జలాశయాల నుంచి పుష్కలంగా తాగునీరు సరఫరా అవుతోందన్నారు. ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.శ్రీలక్ష్మి మాట్లాడుతూ సక్రమ నీటి వినియోగం అందరి బాధ్యతన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణ సత్యనారాయణ, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఈ మహేష్ కుమార్

అప్పన్నకు విశేషంగా ఏకాదశి ఆర్జిత సేవలు



స్వర్ణ తులసీదళాలతో ప్రదక్షిణ చేస్తున్న అధికారులు, అర్చకుడు, భక్తులు



నిత్య కల్యాణంలో యజ్ఞోపవీత ఘట్టం నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం : ఏకాదశిని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామికి గురువారం ఆర్జిత సేవలు విశేషంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి స్వర్ణ తులసీ దళార్చన వైభవంగా జరిపారు. ఆలయ బేడా మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేదికపై వేంజేపచేశారు. 108 స్వర్ణ సంపెంగలతో స్వామికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ఆలయ ఏఈవో ఎన్.ఆనంద్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామికి గురువారం 9.30 గంటల నుంచి నిత్య కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవిలను బేడా మండపంలో వేదికపై వేంజేపచేశారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణాన్ని నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అర్చకులు అందజేశారు.

పోలీస్ శాఖకు 120 బీపీ మెషీన్ల అందజేత



సీపీ రవిశంకర్‌తో జీతో సేవాసంస్థ ప్రతినిధులు

విశాఖ సిటీ: నిత్యం ఒత్తిడితో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ సూచించారు. సీపీ సమావేశ మందిరంలో జీతో సేవా సంస్థ రూ.1.6 లక్షలు విలువ చేసే 120 బీపీ మెషీన్లను పోలీస్ కమిషనర్‌కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలన్నారు. ట్రాఫిక్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ బీపీ మెషీన్లను ట్రాఫిక్ అవుట్‌పోస్టులలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. వీటి సాయంతో డ్రైవర్లు బీపీ తనిఖీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జీతో సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ కె.ఫకీరప్ప, డీసీపీ-1 వి.ఎన్.మణికంఠ, డీసీపీ-2 ఎం.సత్తిబాబు, ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాసరావు, జీతో సేవాసంస్థ ప్రతినిధులు ఆశిష్ ధరివాల్, నికేష్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు సద్వినియోగం చేసుకోవాలి

ఆరిలోవ: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ జోన్-2 కమిషనర్ జి.శైలజావల్లి తెలిపారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా జీవీఎంసీ 11వ వార్డు గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల వద్ద గురువారం ప్రారంభమైన ర్యాలీ తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సాగింది. అక్కడ మానవహారం నిర్వహించి, ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెడ్సీ శైలజావల్లి మాట్లాడుతూ 'మీ ఓటు–మీ భవిష్యత్'పేరుతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ఓటు ఆయుధం లాంటిదని తెలిపారు. ఆ హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ ప్రారంభం



వాలీబాల్ మెన్ పోటీల్లో స్ట్రైక్‌ను బ్లాక్ చేస్తున్న ఆటగాళ్లు

విశాఖ స్పోర్ట్స్: డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ గురువారం రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రారంభమైంది. మెన్‌లో ఎనిమిది జట్లు, వుమెన్‌లో నాలుగు జట్లు నాకవుట్ కమ్ లీగ్ పద్ధతిలో తలపడుతున్నాయి. ఈ పోటీలను డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన జట్లను అభినందించారు. రైల్వే స్టేడియంలో పూర్తిస్థాయి క్రీడా వసతులున్నాయన్నారు. ఈ నెల 24తో ముగియనున్న టోర్నీని ఫ్లడ్‌లైట్ల వెలుతురులో నిర్వహించనున్నారు. పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధీర్‌కుమార్, ఈకోర్సా వాల్తేర్ క్రీడాధికారి ప్రవీణ్ బాతి, సంయుక్త క్రీడాధికారి బి.అవినాష్ పాల్గొన్నారు.